ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
YADADRI BHUVANAGIRI
శనివారం, 07 డిసెంబర్ 2024



## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులన్నిటికీ మహర్దశ
- రైతుకు 35 నుండి 40 వేల కోట్లు చెల్లించిన ఘనత తమ సర్కార్ దే
- తమ విధానాలతోటే రికార్డు స్థాయిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి
- దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ

రైస్ మిల్లు ప్రారంభోత్సవ సభలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొన్నం

మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా దూసుకుపోతున్నామని, రాష్ట్రంలో రైతులు సంబరాలు చేసుకుంటున్నారని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లు అన్నారు. శుక్రవారం మిగతా 3లో..



# సీఎం రాకతో... దామరచర్లపై వరాల జల్లులు కురిసేనా..!

## ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న దామరచర్ల రైల్వే స్టేషన్ ఏర్పాటు కు హామీ దక్కేనా...?

- పాలిటెక్నిక్ కళాశాల, స్టేడియం నిర్మాణాల ఏర్పాటు కు మొగ్గు చూపేనా...?
- వాడపల్లి సంగమ క్షేత్రానికి మహర్దశ పట్టేనా...?
- ఆశగా ఎదురుచూస్తున్న ప్రజలు

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలం ఒక వైపు కృష్ణ,మూసీ నదులు ప్రవహిస్తూ అద్భుతమైన క్షేత్రాలు, వనరులు, కలిగిన సరిహద్దు ప్రాంతం... పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అధికారం చేపట్టగానే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతం గురించి తెలుసుకున్నారు... 2014లో హెలికాప్టర్ లో చక్కర్లు కొట్టి ఈ ప్రాంతాన్ని పరిశీలించారు..కట్ చేస్తే ఇక్కడ అతి పెద్దదైన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు ప్రకటించారు.... దీంతో ఒక్కసారిగా మండలం రూపురేఖలు మారిపోయాయి... భూముల రేట్లు ఆకాశాన్నంటా యి... వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు అనూహ్యంగా పెరిగాయి... పదేళ్లు అధికారంలో ఉన్నకానీ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న దామరచర్ల కు రైల్వే స్టేషన్ ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాల, స్టేడియం ల ఏర్పాటు, వాడపల్లి వద్ద కృష్ణ మూసి నది సంగమ క్షేత్రంగా విరాజిల్లుతున్న పురాతన ఆలయాలు మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు... ఇన్నేళ్ల తర్వాత ప్రభుత్వం మారి తొలిసారి మండలానికి విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజల చిరకాల కోరికలు తీరుస్తాడా అని ఎదురు చూస్తున్నారు.



మిర్యాలగూడ, డిసెంబర్ 05, ( ప్రజాజ్యోతి ): మండలంలోని వీర్లపాలెం వద్ద ఏర్పాటుచేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రెండు యూనిట్లను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి శనివారం వస్తున్నాడు. కాగా దామరచర్ల లో రెండు దశాబ్దాల క్రితం ఉన్న రైల్వే స్టేషన్ ను తొలగించి మిగతా 2లో..



# నాలుగు ఏళ్లలో ప్రాజెక్టుల పూర్తి

- బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి 0.3 టిఎంసి నీటి విడుదల
- వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తికి కృషి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సిఎం ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# నేటి సిఎం సభకు సర్వం సిద్ధం

- నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్
- భారీగా స్వాగత తోరణాలు, కటౌట్లు
- రాజీవ్ ప్రాంగణంలో బహిరంగ సభ
- ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారిగా నల్గొండకు రేవంత్ రెడ్డి
- ఏం వరాలు కురిపిస్తారో.. ఆశగా ప్రజల ఎదురుచూపులు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంలో నల్లగొండ జిల్లాలో వందల కోట్ల రూపాయల నిధులతో పూర్తయిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందకు రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 15లో..





2 లో

# రానున్న నాలుగు సంవత్సరాల లో ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి 0.3 టిఎంసి నీటి విడుదల
- వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తికి కృషి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- సిఎం ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టు అని, ముఖ్యంగా కరువు ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెములకు ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టు గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్దములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములకు సంబంధించి నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుగాను మిగిలిపోయిన 730 ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాగునీరు ఇస్తామని,ఈ ప్రాంతంలో మొదటి విడుతన 50000 ఎకరాలకు సాగునీరు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకున్నామని, ప్రత్యేకించి




నల్గొండ జిల్లా ను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్ బిసీ టన్నెల్ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ టర్మ్ లోనే ఎస్ఎల్ బిసీ టన్నెల్ పూర్తి చేస్తామని ఎస్ఎల్ బిసీ ద్వారా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి కూడా నీరు తీసుకోవచ్చని, ఎస్ఎల్బిసి ద్వారా 3 లక్షల ఎకరాలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఇటీవల ఎస్ఎల్బిసి టన్నెల్లు మిషన్ కు బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఎల్బిసి టన్నెల్ పనులు రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ఎల్బిసి టన్నెల్ నిర్మాణం పూర్తయితే ఉదయ సముద్రానికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. తమ హయాంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజక్ట్ పూర్తి కావడం సంతోషంగా ఉందని, పూర్తి ఎడారి ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెముల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని, అలాంటిది ఇప్పుడు ప్రాజెక్టులోకి నీరు వస్తే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అయ్యి 2 పంటలు పండడానికి అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టులోకి నీరు రావడం వల్ల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయని ఆయన అన్నారు. అలాగే ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామని, దీంతో నల్గొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేందుకు ఆస్కారం ఉందని అన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

**15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ**
**వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి**
**డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం**
**డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు**
**ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్**

హైదరాబాద్, డిసెంబర్ 6 : ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్ధీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో



నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందుకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..

## సీఎం రాకతో... దామరచర్లపై వరాల జల్లులు కురిసేనా..!




మొదటిపేజీ తరువాయి..

సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో విష్ణుపురం జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి సౌకర్యాలు లేక దూరంగా ఉండటం తో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీనిని తొలగించేందుకు దామరచర్ల మండల కేంద్రంలో అందరికీ అందుబాటులో శిథిలమైన రైల్వే స్టేషన్ స్థానంలో కొత్త రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా దామరచర్ల మండల ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు కానీ నెరవేరడం లేదు.చుట్టూ పరిశ్రమలు ఉన్నా మండల కేంద్రంలో సాంకేతిక నైపుణ్యం పొందేందుకు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, క్రీడాకారుల కోసంస్టేడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. స్టేడియం కోసం ఆరు ఎకరాల భూమిని కూడా దామరచర్ల శివారులో గతంలో సేకరించినప్పటికీ స్టేడియం నిర్మాణం ఊసే లేకుండా పోయింది. రాష్ట్ర సరిహద్దుగా ఉన్న వాడపల్లి కృష్ణ మూసి నదుల సంగమ క్షేత్రంగా విరాజిల్లుతుంది. శివ కేశవులు ఒకే చోట వెలసినట్లుగా శ్రీ మీనాక్షి ఆగస్టేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలు, గత చారిత్రక ఆనవాళ్లకు శిథిలమైన కోటలు ఉన్న ప్రాంతమైనప్పటికీ పర్యాటకంగా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవు. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతోనైనా ఏళ్లుగా రూపుదాల్చని అభివృద్ధి కార్యక్రమాలు, వరాల జల్లులు కురుస్తాయని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 07 డిసెంబర్ 2024

## తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి సభకు పటిష్ఠ భద్రతా

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)
రేపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా నార్కట్పల్లి మండలం బ్రమ్మణవెళ్ళంలా ప్రాజెక్ట్, మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమం మరియు హెలిప్యాడ్, సభా ప్రాంగణం,దామరచర్ల థర్మల్ విద్యుత్ పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు







చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. సి.ఎం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐ.జి,డి.ఐ.జి, ఐదుగురు ఎస్పీలు,10 మంది అడిషనల్ ఎస్పీలు,25 మంది డీఎస్పీలు,75 మంది సిఐలు, 170 మంది ఎస్సైలు, సిబ్బంది 2500 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మెడికల్ కళాశాల ప్రారంభ అనంతరం పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు,ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింవు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని తెలిపారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

కోదాడ టౌన్ ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):
యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి అని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం



పట్టణంలోని అనంతగిరి రోడ్డులో స్కై కంప్యూటర్స్ మొబైల్స్ వరల్డ్ షాపు ను ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన కంప్యూటర్స్ మె-ుబైల్స్ లాప్ టాప్స్, సీసీ కెమెరాలు ,ప్రింటర్స్ అతి తక్కువ ధరలతో హైదరాబాద్ రేటుకి దొరుకుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గమనం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు అంకతి అనసూర్య, అనురాధ, యాదమ్మ, కనకయ్య, సంజయ్, వెంకటేష్ ,సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజీ తరువాయి..

మిర్యాలగూడ శివారులోని అవంతిపురం వద్ద సూర్య తేజ రైస్ మిల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పాలకుల నిర్లక్ష్యంతో












కుంటుబడిన అభివృద్ధిని సంవత్సరం కాలంలోనే తాము పునరుద్ధరించామని అన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, అభివృద్ధి,సంక్షేమం, సామాజిక న్యాయమనే నినాదంతో అన్ని రంగాలను అభివృద్ధి చేశామన్నారు. సంవత్సరం కాలంలోనేఉద్యోగాల కల్పన, స్కూళ్లు, కాలేజీల ఏర్పాటు చేపట్టామన్నారు. నూతనంగా రహదారుల ఏర్పాటులో ముందున్నామన్నారు. ఏళ్ల తరబడి ముందుకు సాగని ఎస్ఎల్ బి సి టన్నెల్, డిండి ప్రాజెక్టు లు సంవత్సరంలో పూర్తి చేస్తామని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఐదు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంల నక్కల గండి బాలెన్సింగ్ రిజర్వాయర్లు, పునాది గాని కాలువ, ధర్మారెడ్డి కాల్వ పూర్తి చేస్తామన్నారు. మూసి పునరుజ్జీవానికి రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. మూసి ప్రక్షాళన జరిగితే నీటి నిల్వలు పెరిగి రైతులకు ఉపయోగయుక్తంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్ సీజన్లో 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల 45 లక్షల మంది రైతులు ఈ ఘనత సాధించారన్నారు.రైతు సంక్షేమం కోసం మద్దతు ధరతోపాటు సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు 500 బోనస్ చొప్పున 35వేల నుండి 40వేల కోట్లు రైతులకుఅందజేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దేని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలోనే ఆంధ్ర ప్రదేశ్, పంజాబ్, హర్యానాలను అధికమిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అత్యధిక వరిని ఉత్పత్తి చేసిందని అన్నారు. సక్రమమైన నీటిపారుదల వ్యవస్థ, నిరంతరం ఉచిత విద్యుత్ అందజేయడంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత్ర అభినందనీయమన్నారు. రైతుల కష్టానికి,ప్రభుత్వ విధానాలకు మిల్లెట్స్ కూడా సహకరించాలని కోరారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే వరి ధాన్యం కొనలేరు అంటూ ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ప్రభుత్వం నిరంతరం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, కొనుగోలు కేంద్రాలు పెంచి, రైతులకు అండగా నిలబడిందని అన్నారు. కొనుగోలు విషయంలో కూడా గతంలో లాగా తరుగుల పేరిట కోతలు లేకుండా మంచి ధరను చెల్లించడంతోపాటు, సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ అందజేసి రైతులకు అండగా నిలబడింది కాంగ్రెస్ సర్కార్ అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలాలను పొందుతూ విజయోత్సవాలు జరుపుకుంటున్నారని ఇది కాంగ్రెస్ పార్టీ ఘనతని అన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రైతులకు,రైస్ మిల్లర్స్ కు ఏ కష్టం వచ్చినా తాను నిరంతరం అందుబాటులో ఉంటూ పరిస్థితిని చక్క దిద్దుతున్నానని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రైస్ మిల్లర్స్ కూడా తమ సహకారం అందించి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్,గంప నాగేందర్, బండారు కుశలయ్య, పైడిమర్రి రంగనాథ్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన జై భీమ్ యూత్

### అంబెద్కర్ కి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు

ఆలేరు డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని,అటువంటి మహనీయుని ఆశయ సాధన కోసం అందరు జ్ఞానం పొందాలని దానికి చదువు ఒక్కటే ప్రామాణికమని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు తుంగ కుమార్, బల్లెపు సంపత్ కుమారు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వరరాజు, మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య ,మామిడాల సోమయ్య, గాదె సోమిరెడ్డి డాక్టర్ బైరి రమేష్, మామిడాల నరసింహులు, చాడ రాజు,పుప్పాల మహేష్ ,జంగా రవి ,తోడేటి నరేందర్, మద్దెల సురేష్ ,బల్లెపు శ్రీకాంత్, మద్దూరు సత్తయ్య ,చెవుల అరవింద్ ,చెవుల శివ తదితరులు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి

శనివారం, 07 డిసెంబర్ 2024

## నేటి ప్రజా విజయోత్సవ సభను విజయవంతం చేయండి

చిట్యాల, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)

ప్రజా ప్రభుత్వం కొలువుదీరి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నేడు నల్లగొండలో పట్టణంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభను విజయవంతం చేయాలని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ కోరారు.



ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి నల్లగొండ జిల్లాకు వస్తున్న రేవంత్ రెడ్డి సభకు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మతిభ్రమించి మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు బిఆర్ ఎస్ అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి ఉదయ సముద్రం కోసం నిధులను ఎందుకు మంజూరు చేయించలేదో నకరికల్ ప్రజలకు తెలుపాలన్నారు. ఉదయ సముద్రం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆద్వర్యంలో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. నేడు ప్రాజెక్టును పూర్తి చేయలనే చిత్తశుద్ధితో ఉన్నారని పేర్కొన్నారు.

## తండ్రి మరణం.. తట్టుకోలేక కొడుకు మృతి

### మాజీ ఎంపీపీ కాటం రాములు కొడుకు హఠాన్మరణం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):

తండ్రి మరణం తట్టుకోలేక కొడుకు మృతి చెందిన విచిత్ర సంఘటన



సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శుక్రవారం జరిగింది. సంస్థాన్ నారాయణపురం మండల మాజీ ఎంపీపీ కాటం రాములు సర్వేల్ గ్రామంలో మృతి చెందారు. అతని అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించారు. అంత్యక్రియల కోసం శవాన్ని తీసుకొని బంధు మిత్రులు, గ్రామస్తులు స్మశాన వాటికకు వెళ్లారు. ఆ సమయంలో అతని చిన్న కుమారుడు కాటం శ్రీశైలం గుండెపోటుతో ఇంటిలోనే మృతి చెందాడు. అప్పటికి అతన్ని ఎవరు చూడలేదు. ఈ విషయం తండ్రి అంత్యక్రియల అనంతరం ఇంటికి వచ్చేసరికి కానీ తెలియలేదు. తండ్రి అంత్యక్రియలు ఒకవైపు జరుగుతుండగా కుమారుడు మరణించడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు బోరున వినిపించారు. కాటం రాములకు ఇద్దరు కుమారులు. చనిపోయిన శ్రీశైలం చిన్న కుమారుడు. ఇతనికి ఇంకా పెళ్లి కాలేదు. చివరకు రాత్రి చనిపోయిన కొడుకు అంత్యక్రియలు కూడా పూర్తి చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎస్ఐ చలి కంటి నరేష్

గరిడేపల్లి,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):



అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ చలికంటి నరేష్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకొని వారు ఇచ్చిన రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సూచించారు. జై భీమ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ ప్రపంచ మేధావి.డాక్టర్ అంబేద్కర్ అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు జిలకర రామస్వామి,బహుజన మేధావి సీనియర్ జర్నలిస్ట్ బరిగెల విజయ్ కుమార్,టిడిపి మండల అధ్యక్షులు కీసర నాగయ్య,పిట్ట సైదులు, అంబటి కృష్ణారెడ్డి,నకిరేకంటి రవి,పిట్ట రామకృష్ణ, బచ్చలకూరి నాగార్జున, ఆల్లంపల్లి శేఖర్,కొత్తపల్లి మైసయ్య,నందిపాటి రవీందర్, బొజ్జ పవన్,కొత్తపల్లి నాగరాజు,పిట్ట నాగరాజు,పిట్ట శ్రీను,మచ్చ సురేష్, అమరవరపు వినోద్,మచ్చ విష్ణు, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్'తో అధిక లాభాలు

### సులువైన పద్ధతితో వరి విత్తు విధానం

### పెట్టుబడి తక్కువ ఎకరానికి 10 కిలోల విత్తనాలు

గరిడేపల్లి,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):

డ్రమ్ సీడర్'తో అధిక లాభాలు పొందవచ్చని హైదరాబాద్ మల్లారెడ్డి



విశ్వవిద్యాలయం విద్యార్థినిలు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డ్రమ్ సీడర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలను 24 గంటలు నానబెట్టి,నానిన విత్తనాలను గోనె సంచిలో మండెకట్టి దమ్ముచేసిన పొలంలో మొలకెత్తిన విత్తనాన్ని విత్తుకోవాలన్నారు.

డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకున్నప్పుడు లీటరు నీటికి ఒక గ్రాము కార్బండాజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 12 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టి కొద్దిగా ముక్కు పగిలిన (తెల్లపూస) గింజలను సీడర్లో వేసి విత్తుకోవాలని, డ్రమ్ సీడర్ పరికరానికి 4 ప్లాస్టిక్ డ్రమ్ములుంటాయని, ప్రతి డ్రమ్ముకు 20 సెం.మీ దూరంలో రెండు చివర్ల వరుసకు 18 రంధ్రాలు ఉంటాయన్నారు. ఈ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలని గింజలు రాలడానికి వీలుగా ప్రతి డ్రమ్ లో కేవలం 3/4 వంతు గింజలను మాత్రమే నింపాలని గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు వరుసకు మధ్య 20 సెం.మీ. దూరంలో గింజలు పడతాయ న్నారు. వరుసల్లో కుదురుకు కుదురుకు మధ్య దూరం 5-8 సెం.మీ వుంటుందని ఒక్కో కుదురులో 5-8 గింజలు పడతాయని కొన్ని అనివార్య కారణాల వల్ల(మొలక సరిగ్గా లేకనో లేక పక్షులు తిని వేయడంవల్లో) కుదురులోని గింజలు 50 శాతం దెబ్బతిన్నా మిగిలిన 50 శాతం గింజల నుండి వచ్చిన మొక్కల సాంద్రత సరిపోతుందన్నారు. రకాన్ని బట్టి గింజలు పడటాన్ని బట్టి రంధ్రాలను స్టాపర్తో మూసుకోవాలని సన్న గింజ రకాలకు రంధ్రం వదిలి రంధ్రం మూసేయాలన్నారు. ప్రతి 16 వరుసలకు అడుగు వెడల్పు కాలిబాటలు ఉంచుకోవాలని తాడును వినియోగించి డ్రమ్ లాగితే వంగసలు బాగా వస్తూ కోనోవీడర్ తిప్పడానికి వీలుగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతిక,శ్రీవర్ధిని, నందిని,లావణ్య,హరిణి,హిరన్మాయి,కృష్ణవేణి, మేఘన,రైతులు వెంకన్న,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం

### బీఆరెస్ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్

పాలకీడు డిసెంబర్ 6,(ప్రజా జ్యోతి ):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండని బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలు నాయకులు ప్రజల పక్షాన పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ




అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. బీఆరెస్ నేతల గురువారం అరెస్టులో భాగంగా శుక్రవారం ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు దౌర్జన్యంగా ఇంట్లోకి పోయి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,అరెస్టు ఖండిస్తూ ఇంటి దగ్గరికి అడగడానికి వెళ్లిన పార్టీ మాజీ మంత్రులు హరీష్ రావు,జగదీశ్వర్ రెడ్డి, నాయకులను,కార్యకర్తలను అరెస్టు చేయడానికి నిరసనగా శుక్రవారం పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ కు పాలకీడు మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు బయలుదేరుతుంటే పోలీసులు ఉదయం ఇండ్లకు వచ్చి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని పోలీసులు అరెస్టులు నిర్బంధాలు ఎన్ని చేసినా ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని కాంగ్రెస్ పార్టీకి తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంద నాగయ్య, వీరబాబు,లక్ష్మణ్ వెంకన్న పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధించాలంటూ కొవ్వొత్తులతో భారీ ర్యాలీ

### -ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### -అంబేద్కర్ కు ఘన నివాళి

### -భారత రాజ్యాంగ రచన కాలం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు

నాంపల్లి, డిసెంబర్,06(ప్రజా జ్యోతి): ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని గుర్రంపోడ్ రోడ్డు నుండి ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ, అంబేద్కర్ ఆశయాలను సాధించాలి. భారత రాజ్యాంగ వర్ధిల్లాలి. అంటూ పలు నినాదాలు చేసుకుంటూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా చేరుకొని యువకులు, అఖిలపక్ష నాయకులు, యువ సంఘాలు, అధికారులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిర్విరామంగా రచించారు. అంబేద్కర్ అంటే ఒక ఆయుధం, ప్రపంచానికి ఒక దిక్సూచి అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన అమూల్యమైన ప్రతిఫలం ప్రతి ఒక్కరు పొందాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని తెలిపారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 07 డిసెంబర్ 2024

## కబడ్డీ జిల్లా జట్టుకు ఎంపిక

చింతలపాలెం డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) : సూర్యాపేట జిల్లా సీనియర్ మహిళల కబడ్డీ జట్టుకు చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన పరిమి నాగజ్యోతి ఎంపికైనట్లు జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి తెలిపారు.



ఈ నెల 7 నుండి 10 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే 71వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నమెంట్ లో భాగంగా నాగజ్యోతి సూర్యాపేట జిల్లా సీనియర్ మహిళల కబడ్డీ జట్టు కు ప్రాతినిధ్యం వహించబోతుందని. జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన క్రీడాకారిణి జిల్లా జట్టు ఎంపిక అవటం సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జట్టుకు ఎంపికైన నాగజ్యోతి కు గ్రామస్తులు, క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి : జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ

గరిడేపల్లి,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి): సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్షా ఉద్యోగులను విలీనం,రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసే వరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తామని ఈనెల 10 న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న నిరవాధిక సమ్మెకు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ంబం% రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, సీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కాంపాటి శ్రీనివాస్,కేజీబీవీ ఎస్ఓ శైలజ, సీఆర్పీలు రామకృష్ణ,అశోక్, నాగేంద్ర మణి,ఎల్లయ్య,బాబు,కృష్ణారావు, మంగమ్మ,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో వ్యక్తి పై హత్యాయత్నం

### ఇనుప రాడ్లతో దాడి.. పరిస్థితి విషమం

గరిడేపల్లి,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి): పాత కక్షలతో వ్యక్తి పై ఇనుప రాడ్లతో దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్ళ మల్కాపురం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతు గురవయ్య (38) పొలం వద్ద పని ముగించుకొని ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన శ్రవణ్, బ్రహ్మతేజ, అంజయ్య, వినోద్,వెంకటేశ్వర్లు,సత్యనారాయణ లు రేగుల గడ్డ తండ వద్ద కాపు కాసి ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో వ్యక్తి పరిస్థితి విషమించింది. ఇది గమనించిన స్థానికులు హుజూర్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆనంతు గురవయ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ఇద్దరు పిల్లలు కలరు. గురవయ్య భార్య గీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపారు



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## అంబెడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వివిధ పార్టీ నాయకులు

నల్గొండ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ 68వ.వర్ధంతి



వేడుకలను బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని భాస్కర టాకీస్ అంబేద్కర్ విగ్రహానికి పలు,ప్రజా సంఘాలు వివిధ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ,నాయకులు, కార్మిక, విద్యార్థి ఉద్యోగ సంఘాలు, ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులుమాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చిన రోజున నిజమైన నివాళులు అన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సమసమాజం, సమానత్వము కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,అభిమన్యు శ్రీనివాస్ బోనగిరి దేవేందర్, చింతపల్లి బాలకృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోగరి రామకృష్ణ యన్నమల్ల అనిల్, మరియు నాయకులు నాగం వర్షిత్ రెడ్డి






బిజెపి జిల్లా అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్, సాంబయ్య ముని కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, నరేందర్, విజయ్,అంజయ్య, కాంగ్రెస్ ,బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విజయోత్సవ సభను విజయవంతం చేయండి

ప్రజాజ్యోతి చిట్యాల (డిసెంబర్ 07) ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా నేడు నల్లగొండలో పట్టణంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి నల్లగొండ జిల్లాకు వస్తున్న రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నకరికల్లు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను



విజయవంతం చేయాలని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ ఉ పసర్పంచ్ సాగర్ల నరేష్ కోరారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవత్సరాలు బిఆర్ ఎస్ అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి ఉదయ సముద్రం కోసం నిధులను ఎందుకు మంజూరు చేయించలేదని నకరికల్లు ప్రజలకు తెలుపాలన్నారు. ఉదయ సముద్రం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆద్వర్యంలో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. నేడు ప్రాజెక్టును పూర్తి చేయలనే చిత్తశుద్ధితో ఉన్నారన్నారని తెలిపారు.

# అభిమాని ప్రాణాన్ని బలిగొన్న అల్లు అర్జున్ ను వెంటనే అరెస్టు చేయాలి

## పివైఎల్ నాయకుడు బేజాడి కుమార్

ఆలేరు,డిసెంబర్06(ప్రజాజ్యోతి): పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంతో రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు, తన కొడుకు చావు బతుకులతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని, పెద్ద ఎత్తున అభిమానులు ప్రీమియర్ షో కు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అల్లు అర్జున్ దానికి భిన్నంగా వ్యవహరించి అక్కడికి రావడంతో జనం ఒక్కసారిగా అటూఇటూ పరుగులు తీసి తొక్కిసలాట జరిగి ఒక నిండు ప్రాణం పోవడమే కాకుండా అనేకమంది హాస్పిటల్ పాలయ్యారని,ఇప్పటికే సినిమా టికెట్ల రేట్లను 3వేల వరకు పెంచి పేద మధ్యతరగతికి చెందిన సినిమా అభిమానుల జేబులను గుల్ల చేశారని, సినిమా మీద పెట్టిన పెట్టుబడులను సొమ్ము చేసుకోవడం కోసం, భారీగా లాభాలను ఆర్జించి



జనం సొమ్మును దోచుకోవడం కోసం విపరీతమైన హైప్ క్రియేట్ చేసి,అభిమానుల భారీ స్పందనతో తొక్కిసలాట జరిగిందని,సినిమా వినోదాలను పంచే విధంగా ఉండాలి కానీ విషాదాలను మిగిల్చే విధంగా ఉండకూడదని, ప్రజా సమస్యలపై పోరాడుతున్నప్పుడు నిరసన, ఆందోళన కార్యక్రమాలకు జనం రాకుండా పరిమితులు విధిస్తూ, అక్రమంగా నాయకులను అరెస్టు చేస్తూ అనేక ఆటంకాలు పోలీసు యంత్రాంగం,ఉన్నతాధికారులు కల్పిస్తారు. జనం గుమికూడుతే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని చెప్తారు. అటువంటిది అర్ధరాత్రి హీరో తన వ్యక్తిగత స్వలాభం కోసం వస్తే ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎలా ఆహ్వానించారో పోలీసులు చెప్పాలని, ఆరుగాలం చెమటోడ్చి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వని పాలకులు పెట్టుబడిదారులు సినిమాలు తీస్తే ప్రత్యేకమైన జీవోలు తీసుకొచ్చి టికెట్ల రేట్లు పెంచడానికి అవకాశం ఇస్తున్నారని, వీరి కపటనీతిని విద్యార్థులు, యువకులు గమనించాలని కోరాడు ఈ ఘటనకు కారణమైన జీరో (హీరో కాదు) అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప 2 సినిమా ప్రదర్శనను అడ్డుకుంటామని హెచ్చరించాడు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 07 డిసెంబర్ 2024

## సమగ్ర శిక్ష ఉద్యోగుల శాంతియుత నిరసన

చిలుకూరు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): చిలుకూరులోని ఎంఆర్సి కార్యాలయంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఈఓ గురవయ్యకు శుక్రవారం వినతి పత్రం




అందజేశారు. విద్యారంగంలో పనిచేస్తున్న కీలక పాత్ర పోషిస్తున్న ఎస్ఎస్సి ఉద్యోగులను రెగ్యులర్ చేసి, పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేజ, స్పందన, విజయనిర్మల, ఝాన్సీ, రాణి, కవిత, శ్రీనివాస్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

గరిడేపల్లి,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి): విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం



మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన కర్నే వీరారెడ్డి (45) తన పొలం వద్ద తూములో రాయిపడడంతో ఇనుప పైపుతో రాయిని తీసే క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

అడ్డగూడూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ) ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు -2024 లో భాగంగా గౌరవ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ గారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజా పాలన కళాయాత్ర చేపట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ,పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారులచే ప్రజా పాలన




కళాయాత్ర చేపట్టడం జరిగిందని ఇట్టి కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వ యొక్క సంక్షేమ పథకాలు ప్రజలకు సవివరంగా వివరించడం జరుగుతుందని తెలియజేశారు అడ్డగూడూరు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మనగోటి జోజి పిఎసిఎస్ ఉపాధ్యక్షులు చెడే చంద్రయ్య మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులు, బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్, యాటసంధ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న 32 బస్తాల రేషన్ బియ్యంను పట్టుకున్న మల్లేపల్లి ఎస్ ఐ రామ్మూర్తి

మల్లేపల్లి, నవంబర్ 6, (ప్రజా జ్యోతి): ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మరియు గుడిపల్లి మండలం నుంచి బొలెరో వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని పెండ్లి పాకల ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించగా అక్రమంగా తరలిస్తున్న 32 బస్తాల రేషన్



బియ్యం అందజు 16 క్వింటాలు పట్టుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న రమావత్ రాము అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**అంబెడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షురాలు పద్మ**

ఆలేరు,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఆయన







విగ్రహానికి ప్రజా సంఘాలు వివిధ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్మిక, విద్యార్థి ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చిన రోజున నిజమైన నివాళులు అన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సమసమాజం, సమానత్వము కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేష్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, రమేష్, రవివర్ధన్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల వైద్యాధికారిగా అనిల్ కుమార్

చిలుకూరు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): చిలుకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా కస్తూరి అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చిలుకూరు కి



చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కస్తూరి రాములు కుమారుడు కాంట్రాక్ట్ వైద్యాధికారిగా నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తూ రెగ్యులర్ కావడంతో చిలుకూరులో చేరినట్లు తెలిపారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వగ్రామంలో వైద్య సేవలను అందించేందుకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవ వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

మల్లేపల్లి,డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని దోనియాల రోడ్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో గుమ్మడవల్లి లావణ్య - జనార్ధన్ గారి కుమార్తె



నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మల్లెపల్లి మాజీ ఉపసర్పంచ్ సురేష్, గన్య నాయక్ తండ మాజీ సర్పంచ్ రాములు నాయక్, కోల్ ముంతల్ పహాడ్ మాజీ సర్పంచ్ యాదగిరి,చెన్నారం మాజీ ఎంపీటీసీ జగన్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా కడారు వెంకటేశ్వర్లు సంద్ర శివ ఎన్నిక

గరిడేపల్లి,డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి): మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కడారు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా స%శీ%ద్ర శివ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష కార్యదర్శుల ను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకం అన్నారు. పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు,పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని,ఏ రాజకీయ నేతలకు,అధికారికి భయపడకుండా నిర్భయంగా



నిస్సంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందని ప్రజలకు బలం పత్రికలు అని అన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ మరింత ముందుకు వెళ్తామన్నారు. పత్రికలు లేకుండా నేటి సమాజంలో ప్రజల మనుగడ అసాధ్యమని జర్నలిస్ట్ హక్కుల పోరాటంతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి గణనీయమైన కృషి చేస్తు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మా ప్రెస్ క్లబ్ నిలుస్తుందన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పాటుపడటమే కాకుండ మండలంలో పనిచేస్తున్న విలేకరులందరి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తూ ప్రభుత్వం విడుదల చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కొరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోశాల కూల్చివేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**గోశాలను కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు**

ఆలేరు,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):
ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి



గోశాలపై కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి జేసీబీలతో గోశాల పై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశారని,గోశాల షెడ్డు,గో ఉత్పత్తుల కేంద్రం షాపు, గోవుల దాణ షెడ్డు,గోమాతల షెడ్డు,గోమాతకు ఏర్పాటు చేసిన ఎండు గడ్డి కట్టలను దాడి చేసి ధ్వంసం చేశారని, గోవులకు నిలువ నీడ లేకుండా చేసి పది లక్షల ఆస్థి నష్టం చేశారని ఆరోపిస్తూ శుక్రవారం ఆలేరు పోలీస్ స్టేషన్ లో జంపాల దశరథ, మున్సిపల్ చైర్మన్ వసపరి శంకరయ్య పిర్యాదు చేశారు.గోశాల నాశనం చేసిన వారిలో కుళ్ళ సిద్ధులు ప్రమేయం ఉండవచ్చని ఆరోపిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరితోపాటు గా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, దయ్యాల సంపత్, ఉప్పల బీరప్ప, చెక్క శేఖర్, పత్తి వెంకటేష్, వస్పర్ స్వామి, కమ్మపల్లి కుమార్, ప్రశాంత్ లు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి.. నివాళులర్పించిన పలు సంఘాల నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పలు సంఘాల ఆధ్వర్యంలో ఆయన




విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 35 వార్డ్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైజంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా బయలుదేరి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామకృష్ణ (ఆర్కే ), శ్రీనివాస్, చింతలచెరువు మురళి, మంద శ్రీనివాస్, పోలేపల్లి శ్రీనివాస్, శివమణి, తదితరులు ఉన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు దైదసత్యం మచ్చ ఏడుకొండల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీగా సాగర్ రోడ్డు లేని అంబేద్కర్




విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోబిజెపి శ్యామ్ , పోలేపాక సురేందర్, నాగయ్య, ఆకారపు రాములు, బొంగరాల వెంకయ్య, మంద శ్రీను తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో లాభాల బాటలో ఆర్టీసీ

**-116 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు**

**-ప్రతిరోజు 60 లక్షల మందిని అందులో 34లక్షల మంది మహిళలను ఉచితంగా ఆర్టీసీ గమ్యస్థానాలకు చేరుస్తుంది**

**-ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కొత్త బస్టాండ్ ను తీర్చిదిద్దుతాం**

**-ట్రాన్స్ పోర్ట్ బీసీ వెల్ఫేర్ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్**

హుజూర్ నగర్ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో నడపలేక మూసేస్తామన్న ఆర్టీసీని లాభాల బాట పట్టేలా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్నిదని రాష్ట్ర ట్రాన్స్ ఫోర్ట్ బిసి వెల్ ఫేర్ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల









పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో కలిసి పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ఏర్పడిన తర్వాత 48 గంటల లోనే రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ ద్వారా 116 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. ఆర్టీసీ ప్రతిరోజు 60 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుందని అందులో ఉచితంగా 34 లక్షల మందిని మహిళలను గమ్యస్థానాలకు చేరుస్తున్నట్టు తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆర్టీసీని నీరుగారిచేలా చేశారని విమర్శించారు.రాష్ట్రంలో కరీంనగర్ నల్గొండ జిల్లాలు వరి పండించడంలో అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంపు, పేదలకు 2 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి స్కీమ్స్ అమలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7బస్సు డిపోలు ఉన్నాయని,640 బస్సులను ప్రయాణికుల సౌకర్యం కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ ను 40 సంవత్సరాల క్రితం నిర్మించారని దానిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రూ. 5 కోట్లతో పనులు చేపట్టేలా మౌఖికంగా ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. మరో 50 సంవత్సరాలు వచ్చేంతవరకు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో కొత్త బస్టాండ్ ను పునరుద్ధరిస్తామని తెలిపారు.

**సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం**
**ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్**

హుజూర్ నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్ నగర్ లో రూ. 8 కోట్లతో నిర్మించే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,ఆఫీస్, రూ. 2 కోట్లతో నిర్మించే గోవిందపురం బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో అదనపు గదులు,సిటీ స్కాన్, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల ఆధునీకరణ పనులు, లిఫ్ట్ ల మరమ్మతులు,కొత్త లిఫ్ట్ ల నిర్మాణాలను చేపట్టామన్నారు. మైనారిటీల కోసం షాది ఖానాలు, నూతన రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. పట్టణ శివారులోని రామస్వామి గుట్ట వద్ద 112 ఎకరాల స్థలంలో పేదల కోసం రెండు వేల పైగా గృహాలను నిర్మిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, మున్సిపల్ చైర్ పర్సన్ అర్చన రవి, ఆర్డీవో శ్రీనివాసులు, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## "మహోన్నతుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం"

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి)
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నతుడని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని సామాజిక సంఘాల నాయకులు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు అందించే చట్టాలు రూపొందించారని,హక్కులను ఆధారం చేసుకుని విద్యా ఉపాధి,రాజకీయ,ఆర్థిక సామాజిక,రంగాలలో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధులు సురుపంగ శివలింగం, బానోతు భాస్కర్ నాయక్,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగరం శంకర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దరావత్ రాజు,దళిత నాయకులు అందే నరేష్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 07 డిసెంబర్ 2024

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

నిడమనూరు, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): నిడమనూరు,త్రిపురారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా, పలు





గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతి వేడుకలను అధికారులు, పలు పార్టీల ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు కుల సంఘాల ,నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

కోదాడ టౌన్, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):
అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని పెద్ద మసీదు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి





పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడని కేవలం దళితులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారని అంబేద్కర్ అందరివాడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, జిల్లా నాయకులు ఏర్పుల శ్రావణ్ కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతంగి శ్రీనుమాదిగ, స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గం నాయకులు పిడమర్తి బాబురావు, కలకొండ వెంకట నారాయణ, సోమపొంగుశ్రీను, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో కుమార్తె పుట్టినరోజు వేడుకలు

### కార్మికులతో కలసి సహపంక్తి భోజనం చేసిన కుటుంబం. ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): సెలెబ్రిటీలు,వీఐపి



లు,బడా రాజకీయ నాయకుల సమక్షంలో పుట్టిన రోజును ఎంత ఆడంబరంగా జరుపుకుంటే అంత గొప్ప అని భావిస్తున్న నేటి సమాజంలో వినూత్న ఆలోచన చేసిన ఆ దంపతులు తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలను పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించి వారితో కలసి కేక్ కట్ చేయించి,సహపంక్తి భోజనాలు చేసి,శాలువా తో సత్కరించి పారిశుద్ధ్య కార్మికులు కూడా మా కుటుంబ సభ్యులే అని చాటి చెప్పారు.
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ సమీపంలోని రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ నిర్వాహకురాలు ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్ తమ కుమార్తె ఐతబోయిన శరణ్య 15వ జన్మదిన వేడుకలను పారిశుద్ధ్య కార్మికులతో కలసి వారు ఘనంగా జరుపుకున్నారు. నిత్యం మన మంచి కోసం మన ఆరోగ్య పరిరక్షణ కోసం పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు కూడా మన కుటుంబ సభ్యులే,మన



బందువులే అని ఈ ఆలోచన చేసి వారితో కలసి కుమార్తె శరణ్యతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఇంటిలో పారిశుద్ధ్య కార్మికులతో కలసి సహపంక్తి భోజనాలు చేసి పారిశుద్ధ్య కార్మికుల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.
ఇన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమని ఇలా ఎవరు పిలవలేదని,ఇంటికి పిలిచి తమతో పాటు కలిసి భోజనం చేసిన రాంబాబు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో కలసి తమ కుమార్తె శరణ్య పుట్టిన రోజు వేడుకలు జరిపిన ఐతబోయిన రజిత రాంబాబుగౌడ్ దంపతులను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## వై టి పి ఎస్ లో విద్యుత్ ప్రారంభం జిల్లా చరిత్రలో మహత్తర ఘట్టంగా నిలుస్తుంది

-మంత్రులు ఉత్తమ్, పొన్నం, తుమ్మల – సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన
– ఏర్పాట్లపై అధికారులకు సలహాలు సూచనలు
– మంత్రులకు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం జిల్లా చరిత్రలో మహత్తర ఘట్టంగా నిలిచిపోతుందని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, తుమ్మల నాగేశ్వరరావు



లు అన్నారు. శనివారం పవర్ ప్లాంట్ లో రెండవ యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో ప్లాంటుకు చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. హెలికాప్టర్ లో ప్లాంటుకు చేరుకున్న మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భద్రత అధికారులకు తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఏడాది కాలంలోనే ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధితో ప్రజలు తెలంగాణలో విజయోత్సవాలు చేసుకుంటున్నారని అన్నారు. మిగిలిన నాలుగేళ్లు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రమంతటికి విద్యుత్ అందిస్తూ, మిగులు విద్యుత్ సాధించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వైటీపీఎస్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా 800 మెగావాట్ల రెండవ యూనిట్ లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. వీటితోపాటు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ



సంవత్సర కాలంలో వ్యవసాయ విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం రోడ్డు మార్గంలో మిర్యాలగూడ శివారులోని అవంతిపురం వద్ద ఏర్పాటుచేసిన సూర్య తేజ రైస్ మిల్లులో కొత్త యూనిట్ ను ప్రారంభించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

కోదాడ టౌన్, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి): అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టి పి. సి. సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుగుణంగా ప్రధాని ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది అన్నారు. బలహీన వర్గాలకు, దళితులకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారు అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి. శ్రీను, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధం. యాదగిరి, షాబుద్దీన్,కోటిరెడ్డి, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, మదర్,నిరంజన్ రెడ్డి, సుబ్బారావు, బాల్ రెడ్డి, ధన మూర్తి, పిడతల శ్రీను, గుండె పంగు రమేష్, పాలూరి సత్యనారాయణ,డేగా శ్రీధర్, బాగ్దాద్, దాదావలి,సైది బాబు, దావాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?

కోదాడ టౌన్ ,డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని అధికార పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రశ్నించినందుకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అధికార దుర్వినియోగము చేయడమే. ఎన్నికలలో అమలు కాని హామీలను ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నమ్మి గెలిపించిన ప్రజలను మోసం చేయడమేకాక... ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజలు మాకిచ్చిన అవకాశంతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులపై రకరకాల కేసులు బనాయించి అక్రమంగా అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అని బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ గారు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలుచేయలేక, పాలన చేతకాక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈరోజు కోదాడ పట్టణంలో నిమ్మకాయల సెంటర్ దగ్గర డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం చేసిన అనంతం కోదాడ టౌన్ పోలీసువారు వచ్చి బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి



కోదాడ టౌన్ స్టేషన్ కి తరలించారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, పార్టీ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, పార్టీ నాయకులు కర్ల సుందర్ బాబు, చలిగంటి వెంకట్, జానీఆర్ట్స్, గొర్రె రాజేష్, కె.లక్ష్మణ్, షేక్ దస్తగిరి తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మనీయం

నార్కట్ పల్లి డిసెంబర్ 6( ప్రజా జ్యోతి) దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మనీయమని ఆసరా సేవా సంస్థ అధ్యక్షుడు మేడే హరికృష్ణ అన్నారు. చిట్యాల మండల మండలం వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి



పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వలిగొండ పరమేష్, క్షేత్ర నాయకుడు నూనె శివ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, యూత్ వైస్ ప్రెసిడెంట్ లకు సన్మానం

తుంగతుర్తి,డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికల్లో గెలుపొందిన యువజన కాంగ్రెస్ తుంగతుర్తి మండల వైస్ ప్రెసిడెంట్ బొంకూరి రంజిత్, నూతనకల్ మండల యూత్ ప్రెసిడెంట్ అశోక్ లను ఘనంగా కాంగ్రెస్



పార్టీ నాయకులు సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించి, రైతు కండువా, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పదవులు వెతుక్కుంటూ వస్తాయన్నారు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా మండలానికి చెందిన నాకు అవకాశం కల్పించిన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కు వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యువజన ఎన్నికల్లో మాకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్క యువ కార్యకర్తకు, నాయకులకు బొంకూరి రంజిత్, అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి పట్టణ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, నల్లు రామచంద్రారెడ్డి, దాసరి శ్రీను,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, మండల నాయకులు కలకోట్ల మల్లేష్,చైర్మన్ ముత్యాల వెంకన్న, రాములు,మంగళపల్లి నాగరాజు, నారాయణదాసు వెంకన్న, పులి ముత్తయ్య, గుండ గాని సుధాకర్,మిట్టగడుపుల పురుషోత్తం,గిరి,మరికంటి అశోక్ ,దంతాలపల్లి మనోజ్, జలగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలి

### -ఆశా వర్కర్ల సమస్యలపై డాక్టర్ కి వినతి పత్రం

నాంపల్లి,డిసెంబర్,06(ప్రజా జ్యోతి): ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఆశ వర్కర్స్ యూనియన్(సి.ఐ.టి.యు) జిల్లా ఉపాధ్యక్షురాలు రమావత్ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో ఆశ వర్కర్స్ ధర్నా నిర్వహించి, ఆశ వర్కర్ల సమస్యలపై డాక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న జూలై 30న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని,గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయించాలి.గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పవర్, కవిత, కోరే లలిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత , ఎదుళ్ళ సునీత, విజయలక్ష్మి, శోభ ,అనిత, అందాలు, ధనలక్ష్మి, నీలిమ, సరిత, భాగ్యమ్మ, సైదమ్మ,, పద్మ,, నాగమణి, సైదమ్మ, అరుణ, రజిత, అనిత, సునీత,



రేణుక, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పంబ ఆరట్టు పల్లి వేట ల మహోత్సవాన్ని జయప్రదం చేయండి

### ఆలయ చైర్మన్ అయిత రాములు

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి) శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప,స్వామి దేవాలయం నందు,వ్యవస్థాపక



చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు గార్ల ఆధ్వర్యంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అధ్యక్షతన “మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీన,సుబ్రహ్మణ్య షష్టి, డిసెంబర్20,వ తేదీన పల్లి వేట మహోత్సవం మరియు, డిసెంబర్ 21వ తేదీన పంబ ఆరట్టు మహోత్సవం ను అంబారి ఊరేగింపు ద్వారా పురవీధుల గుండా భువనగిరి పెద్ద చెరువులో అఖండన అభిభిషేకాలు ఘనంగా నిర్వహించబడంజరుగుతుందని అన్నారు.అదే విధంగా, డిసెంబర్ 25,26,వ తేదీలలో,వేద బ్రాహ్మణ పండితులతో స్థాపిత,దేవత హోమములు,చండీ హోమము పూర్ణాహుతి,అభిషేకములు జరుగునని తెలిపారు.అలాగే డిసెంబర్ 27 %ష్ట్ర% రోజున 1246 కళాశాలతో సహస్ర కళాశాభిషేకం,అయ్యప్ప స్వామి,మూల విరాట్ కు దాతల దంపతుల వారి స్వహస్తాలచే అభిషేకం జరుగును.అలాగే డిసెంబర్ నెల నుండి,జనవరి 14 వరకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున అయ్యప్ప భక్తులందరు సకాలం లో విచ్చేసి పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.అలాగే పూజలో,పాల్గొన్న ఆలయ ఆర్గనైజింగ్ సెక్రటరీ,పెళ్లిరోజు సందర్భంగా,చీకటి మల్ల రాములు,గురు స్వామి -రేణుక దంపతులను,ఆలయ కమిటీ తరఫున సన్మానం చేయడం జరిగింది.మరియు అక్కెనపల్లి వెంకటాచారి - కల్పన ( మోత్కూర్ఇట్టి కార్యక్రమము శ్రీ రాజీవ్ నంబూద్రి మరియు దిడ్డి,సత్యం ,గురు స్వామి గార్ల ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మంచాల





ప్రభాకర్,మరియుప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్,ఉపాధ్యక్షులు చింత రవి,ఎం పల్ల బుచ్చిరెడ్డి సభ్యులు,పోకల సోమన్న జీడిగం,లక్ష్మయ్య,సుగ్గుల చంద్రశేఖర్,పోల శ్రీనివాస్ బచ్చు,నరేందర్ మంచాల రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.వాసవి క్లబ్ అధ్యక్షులుఆకుల రమేష్, చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద పంపిణీలో 600 మంది బిక్ష స్వీకరించడం జరిగింది.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 07 డిసెంబర్ 2024

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నక్క పావని

మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నక్క పావని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ





అధికారి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లావూరి బాలు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ఈనెల ఏడు నుండి పదో తేది వరకు హైదరాబాదులో జరగనున్న సీనియర్ బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పావని పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఫిజికల్ డైరెక్టర్ వెంకటరత్నం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు కబడ్డీ పోటీలలో ప్రతిభ చూపి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా తెలిపాలని వినతి

పాలక వీడు, డిసెంబర్ 6(ప్రజా జ్యోతి ):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు మినిమం పే స్కేల్ ఇవ్వాలని, అన్ని



జిల్లాలలో శుక్రవారం రోజు 06-12-2024 నుండి జిల్లా స్థాయి నుండి, రాష్ట్ర స్థాయి వరకు సమ్మెను నిర్వహించాలని రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు పాలక వీడు మండల సమగ్ర శిక్ష(ఎస్ ఎస్ ఏ )ఉద్యోగులందరూ కలిసి సమ్మె చేయాలని నిర్ణయించుకొని, పాలక వీడు మండల విద్యాధికారి ఇంజమూరి. కాటయ్య కి, జడ్.పి.హెచ్.ఎస్ జాన్ పహాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండ. లింగయ్య కి సమ్మె వినతి పత్రాన్ని అందించి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని వారిని కోరినైనది. పాలక వీడు మండల విద్యా వనరుల కేంద్రం ముందు సమ్మెను కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా స్థాయి నాయకులు,కే జి బి వి సిబ్బంది, సి ఆర్ పి లు,పి టీ ఐ లు, ,ఐ ఈ ఆర్ పి లు తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

మఠంపల్లి డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మఠంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో మాల మహానాడు ఆధ్వర్యంలో 68వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు కాలనీ పెద్దలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితంచేశారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తిగా నిలిచారు అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్తగా న్యాయ నిపుణులుగా రాజకీయవేత్తగా దళిత జాతి సంక్షేమం,స్వేచ్ఛ కోసం కృషి చేశారని మాల మహానాడు పెద్దలు అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### – రాజీవ్ స్మారక భావన్లో ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### –చౌటుప్పల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బోయ దేవేందర్

చౌటుప్పల్ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి ) అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి



చేయాలని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బోయ దేవేందర్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లో రాజీవ్ స్మారక భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బోయ దేవేందర్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం కోసం తన భార్య పిల్లలను సైతం త్యాగం చేసి దేశాన్నికి భారత రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, ఎంపి ఖయ్యూం, నల్ల నరసింహ, ఊదరి అచ్చయ్య,ఊదరి నరసింహ, రాచకొండ భార్గవ్, పెద్దగోని రమేష్,తీగుళ్ళ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం :మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన,సందర్భంగా



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన,విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో,భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ,ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి,ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి,బట్టి విక్రమార్క మరియు మంత్రివర్యులకు పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్లయ ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్ల చిత్రపటాలకు,పాలాభిషేకం చేసిన,అనంతరంబస్టాండ్ లో మహిళా,ప్రయాణికు లుకు మిఠాయిలు పంచి ప్రజాపాలన విజయోత్స వాలను జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె




మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు,సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేటర్ స్థాయిలో,వైద్యం అందజేయడం,ప్రజా ప్రభుత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమం లో లక్ష్మి.సరమన్ బ్లాక్ అధ్యక్షరాలు స్వరూప మాజీ కౌన్సిలర్ మంజుల మండల అధ్యక్షురాలు,పి,రజిత,పట్టణ అధ్యక్షురాలు కాళ్ళ,స్వాతి పద్మ,మంజుల కళ్యాణి, లక్ష్మి,బాలేశ్వరి మంగమ్మ,శిరీష మొదలగు వారు పాల్గొన్నారు

## భారత ఘన కీర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ): భారతదేశ ఘన కీర్తి డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్,నాయకుల తో కలిసి కాలినడకన సాగర్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ శాస్త్రంలో గొప్ప



పండితుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, భారత రాజ్యాంగ నిర్మాత గా అంబేద్కర్ ఎంతో కీర్తి గడించారన్నారు. దేశ భవితకు, సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఆయన చేసిన నిర్ణయాలు ఆదర్శమన్నారు. దేశ అభివృద్ధిలో ఆయన ఆశయ సాధనలో యువత భాగస్వామ్యం వహించాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్ తరాలు ఆచరించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జై భీమ్ ఆటో డ్రైవర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి)
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలు సాధిద్దామని పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటోయూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు, జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా గౌరవాధ్యక్షులు గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్,జై భీమ్ జిల్లా అధ్యక్షుడు వెల్వర్తి శ్రీనివాస్, జై భీమ్ బస్టాండ్ అధ్యక్షులు యాట మధుగ పాల్గొన్నారు.అలాగే భువనగిరి బస్టాండ్ లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్యవర్గ సభ్యులు ఎండి సిద్ధిక్, మద్రి వినయ్, ఎండి మాజీదు, రంగస్వామి,ఎస్కె జాంగిర్, బొట్టు సుధాకర్,శ్యామ్,బక్క రాములు, బండారి సుమన్,జనగాం మధు,బాల్ రెడ్డి ఎల్లయ్య, నరసింహ,కొంగల అశోక్, ఆంజనేయులు,భూషపాక ఎల్లేష్, జంగయ్య పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 07 డిసెంబర్ 2024

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన తెలంగాణ ఎమ్మార్పీఎస్ మఠంపల్లి మండల కమిటీ

మఠంపల్లి డిసెంబర్ 6 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాటిపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



సందర్భంగా మహానీయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి రావూరి విజయభాస్కర్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు,బిజెపి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆరాల సైదులు,కాంపాటి సందీప్ మాదిగ కొమ్ము ఇమాన్యుల్ మాదిగ ఆరాల నాగరాజు మట్టయ్య వీరస్వామి ఆరాల అంజి పల్లె పొంగు రాధాకృష్ణ జయరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి గణ సన్మానం

**- నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుగుడు రవి యాదవ్**

నార్కట్ పల్లి డిసెంబర్ 6( ప్రజా జ్యోతి): యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మేకల ప్రమోద్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుగుడు రవి యాదవ్ ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘు మా రెడ్డి, నార్కట్పల్లి మండల అధ్యక్షుడు జిల్లా పృథ్వీరాజ్, చిట్యాల మండలాధ్యక్షుడు దామోదర్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా కప్ 2024 టోర్నీలో ఫైనల్ చేరిన భారత యువ జట్టు

అండర్ 19 ఆసియా కప్ 2024 టోర్నీ భారత యువ జట్టు ఫైనల్ చేరింది. శ్రీలంక అండర్ 19 జట్టుతో శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత అండర్ 19 జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా యువ సెన్సేషన్, 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(36 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) మరోసారి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలోలాక్విన్ అబే సింఘే(110 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో రాణించగా.. శారుజన్ షణ్ముగనాథన్(78 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ(3/34) మూడు వికెట్లు తీయగా.. కిరణ్, ఆయుష్ మాత్రే రెండేసి వికెట్లు పడగొట్టారు. యుధజిత్ గుహ, హార్దిక్ రాజ్‌కు చెరో వికెట్ దక్కింది. అనంతరం భారత అండర్ 19 జట్టు 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు 175 పరుగులు చేసి 170 బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(28 బంతుల్లో 7 ఫోర్లతో 34) రాణించాడు. కెప్టెన్ మహమ్మద్ అమాన్(26 బంతుల్లో 2 ఫోర్లతో 25 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. శ్రీలంక బౌలర్లలో విహాస్, విరన్, ప్రవీణ్ తలో వికెట్ తీసారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి 5 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. యూఏఈతో జరిగిన మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో అదే జోరు కనబర్చాడు. రాజస్థాన్ రాయల్స్ ఈ చోటా సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుతో భారత్ తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో ఆ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



## ప్రశ్నిస్తే కేసులు,నిలదీస్తే అరెస్టులా: టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

### పచ్చటి పల్లెల్లో రాజకీయ రంగు పూలుముకుంటూ హత్యలా..?

### పాచ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

మఠంపల్లి డిసెంబర్ 6 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని భీమ్లా తండా కు చెందినా పాచ్య హత్యను నిరసిస్తూ ఇది కాంగ్రెస్ పార్టీ హత్యగానే భావించాలని,నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు నమోదు చేస్తూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల ప్రజలు రోడ్లపైకి ఎక్కి ధర్నాలు నిర్వహిస్తున్నారు.అవేవీ వీళ్ళకి కనిపించడం లేదని,ప్రశ్నిస్తే కేసులు అడిగితే అరెస్టులు చేస్తున్నారని ఇవా కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న సిద్ధాంతాలు అని ప్రశ్నించారు.మఠంపల్లి మండల సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి పై కూడా పసలేని అక్రమ కేసులు పెట్టి శునకానందం పొందుతున్నారని,ఇలాంటి అక్రమ గేజులకు మా నాయకులు కానీ కార్యకర్తలు గాని భయపడేది లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను నమ్ముకోలేదు పోలీసులనే నమ్ముకున్నాడు,అందుకే స్వేచ్ఛగా ప్రజల మధ్యలో తిరగలేకపోతున్నారు.గతంలో సీఎం కేసీఆర్ పదేళ్లపాటు పరిపాలించినప్పుడు ఎక్కడా కూడా హత్యా రాజకీయాలు చేయలేదని,వీళ్ళకి పరిపాలన చేతకాక,అమాయక కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ,అది చాలాదన్నట్టుగా హత్యలకు గురి చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలనకు ప్రజలందరూ త్వరలోనే పాడె కడతారని అన్నారు.హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అడ్డు అదుపు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి తరలింపు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఓ రెడ్ బుక్ ప్రారంభించడం జరుగుతుందని ప్రకటించారు.ఎవరెవరు ఏమేమి వేధింపులకు గురి చేస్తున్నారో అందులో అన్ని లిఖితపూర్వకంగా రాయడం జరుగుతుందని హెచ్చరించారు.పోలీసులు తమ డ్యూటీ తాము చేసుకోవాలని



కాంగ్రెస్ పార్టీ డ్యూటీ మీరు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి,హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బానోతు జగన్ నాయక్,డిసిసిబి జిల్లా డైరెక్టర్ కొమ్ము కరుణా సైదులు,మాజీ ఎంపీటీసీ సైదమ్మ మండల పార్టీ సీనియర్ నాయకులు,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ,మాజీ ఉపసర్పంచ్లు,అన్ని విభాగాల కమిటీల నాయకులు,బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక వృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.,..

### మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం.. మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా,డిసెంబర్6(ప్రజా జ్యోతి) మహిళల ఆర్థిక వృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే





కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలే ప్రధానమని గత ప్రభుత్వం ఆర్టీసిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గృహ జ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు వాడకం గల వినియోగదారులకు ఉచిత విద్యుత్ అమలు చేశామని, గ్యాస్ సిలిండర్ కు రూ.500 రూపాయల సబ్సిడీ,రైతులకు క్వింటా ధాన్యానికి రూ.500 రూపాయల బోనస్ అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నెల్లికల్ లిఫ్ట్ పనులు త్వరలోనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి ఇస్తామని చెప్పారు. తిరుమలగిరి (సాగర్) మండలంలో ఆర్ అండ్ బి రహదారి విస్తరణలో భాగంగా ముకుందాపురం నుండి అల్వాల అడ్డరోడ్డు వరకు రహదారి నిర్మిస్తామని ఇందుకుగాను ఇప్పటికే రాష్ట్ర రహదారుల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు.రైతు రుణమాఫీలో భాగంగా రెండు దఫాలుగా సుమారు రూ.21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు.కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఒకవైపు వడ్డీలు కడుతూ మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మాజీమంత్రి జానారెడ్డి స్ఫూర్తితో తన సొంత నిధులు రూ.1.25 కోట్ల రూపాయలతో సాగర్ గురుకుల పాఠశాల వద్ద వంతెన నిర్మాణం, చేపడుతున్నామని అన్నారు. దుప్పట్లు,ట్రై సైకిళ్లు,డేస్క్ బెంచిలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మహిళలకు సహకార సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు అందిస్తున్నామని అందులో భాగంగా రూ.4,272 సంఘాలకు రూ.191 కోట్లు అందించామని, పాడి పరిశ్రమ ద్వారా 55 మందికి గేదెలను అందించామని తెలిపారు. శ్రీనిధి పథకం కింద రూ.16 కోట్లకు గాను రూ.4కోట్ల రూపాయలు అందించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , అంకతి సత్యం,నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్,కలసాని చంద్రశేఖర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు,తహసిల్దార్ రఘు, ఏపీఎం కళావతి,నకిరేకంటి సైదులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీహరి ఎంపిక

నిడమనూరు, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో నవంబర్ 7,8,9 తేదిల్లో జరిగిన అండర్-14 ఇయర్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో నిడమనూరు మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న శ్రీహరి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు .శ్రీహరి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పాశం వెంకట్ రెడ్డి శుక్రవారం తెలిపారు. డిసెంబర్ 9,10,11,12వ తేదిల్లో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి కబడ్డి పోటీల్లో శ్రీహరి ఆడనున్నట్లు పేర్కొన్నారు. పీఈటీ కోటేష్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శ్రీహరిని అభినందించారు



## గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి గుడి నిర్మాణానికి 20,000/- ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ అందజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నరబోయిన రవి

మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ సత్య ఫంక్షన్ హాల్ లో జరిగిన మునుగోడు మండల మనం రిపోర్టర్ రెడ్డి మల్ల వెంకట్ సోదరుని వివాహంతోపాటు మనీ గార్డెన్స్ లో జరిగిన సింగం కృష్ణయ్య కుమారుని వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రంధాలయ చైర్మన్ కు ఘన సన్మానం

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణం లో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా,కాంగ్రెస్



అధ్యక్షురాలు నీలం పద్మ,ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ గ్రంధాలయం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని నూతన చైర్మన్ అవేస్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక,బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు స్వరూప. పట్టణ అధ్యక్షురాలు కళ్యా స్వాతి,మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, పోతంశెట్టి మంజుల మార్కెట్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి

మునగాల డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):-

మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద



ఎమ్మార్పీఎస్ , ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగలు హాజరై వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దృఢమైన లిఖితపూర్వకమైన, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్నిఅందించిన మహానుభావుడుడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని భారతదేశంలోనే ఎటువంటివర్గబేధాలు లేకుండా,లింగ బేధం లేకుండా అందరికీ సమాన హక్కులుకల్పించినమహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, అందరూ కూడా నేటి సమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొందరివాడు కాదనిఅందరివాడిగా భారతప్రజలు స్వీకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండలఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ,సామాజిక కార్యకర్త గంధం సైదులు, బీఎస్పీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు సిర్ర శ్రీను,మొలుగూరి వెంకటేశ్వర్లు,తాళ్లపాక వీరబాబు,సూరపల్లి శ్రీను, పడిశాల నాగరాజు,గద్దల అశోక్ మాదిగ, గద్దల వీరబాబు పాల్గొన్నారు.

# బాధిత మహిళకు న్యాయం చేయాలనీ రాస్తరోకో నిర్వహించిన గ్రామస్థులు

భువనగిరి,డిసెంబర్ 6క్రైమ్ (ప్రజాజ్యోతి)

భువనగిరి మండల పరిధి చందుపట్ల గ్రామానికి చెందిన మల్లెల మౌనిక (29) గురువారం,తల్లి గారి పుట్టినిల్లు అయిన చందుపట్ల గ్రామంలో,భర్త తో పాటు



కుటుంబ సభ్యులు వేధింపులు భరించలేక మనస్థాపం,చెంది,ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయింది. భువనగిరి రూరల్ ఎస్సై,సంతోష్ కుమార్ తెలిపిన విరాల ప్రకారం. మల్లెల మౌనిక,తో భర్త మహేందర్ కు గత ఏడు సంవత్సరాల,క్రితం హిందూ సాంప్రదాయ ప్రకారం అన్ని సౌకర్యాలతో పాటు,కట్న కానుకలతో వివాహం జరిపించారు. కాగా మౌనిక తో కుటుంబ,సభ్యులు తరచుగా గొడవపడేదని,గతంలోబాధితురాలు తల్లిదండ్రులు తో పాటు గ్రామస్తులు పంచాయతీలు చేసి తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అయిన గొడవలు జరుగుతున్న క్రమం లో ఉరి వేసుకొని చనిపోవడం జరిగిందని అన్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమం లో బాధిత మహిళ



పిల్లలకు న్యాయం జరగాలని భువనగిరి పట్టణం లోని జగదేవపూర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిలో రెండు గంటలకు పైగా రాస్త రోకో నిర్వహించడం తో భారీగా ట్రాఫిక్ జాం,కావడం తో విషయం తెలుసుకున్న రాచకొండ భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర జోక్యం కల్పించుకొని బాధితులకు సర్దిచెప్పి,న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం తో రాస్త రోకో ను విరమింప చేశారు. అనంతరం సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా తానే స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేసారు.

# మొబైల్ షాప్ ను ప్రారంభించిన గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణం లో మొహమ్మద్ ఆరిఫ్ డిస్టిక్ మొబైల్,అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్,నూతనంగా నెలకొల్పిన ఆర్ట్స్ మొబైల్స్, షాప్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం,చైర్మన్ అవేస్ చిస్తీ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయం గా కాకుండ,సామాన్య వర్గాల ప్రజలకు,ధరలు అందు బాటులో,ఉండే విధంగా వ్యాపారం చేయాలనీఅన్నారు. అదే విధంగా,యువత వ్యాపారం లో రానించాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపార రంగం లో వచ్చే యువత కు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి,జిల్లా మొబైల్ రిపేరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ జానీ సభ్యులు,భాను ప్రకాష్ వినోద్, మరాఠీ అబుబక్కర్. నాయకులు అజహార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా "బాబాసాహెబ్ డాక్టర్. ఆర్ అంబేద్కర్ "వర్ధంతి

మునగాల డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):-




డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ప్రాథమిక పాఠశాల తాడువాయి తండా నందు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ.. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ జీవితం బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని..అన్నారు. బాబాసాహెబ్ బి.ర్.అంబేద్కర్ భౌతికంగా మనకు దూరమైనప్పటికీ, "భారత రాజ్యాంగం "రూపంలో ప్రతి భారత పౌరునికి "రక్షణ కవచం"గా ఉంటూ చిరస్మరనీ నీయుడిగా చరిత్రలో నిలిచిపోయారు.. ఈ దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, సమాఖ్య స్ఫూర్తి కి, ప్రతిరూపం బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్ జీవితం "అని అయన అన్నారు. అనంతరం బాబాసాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరగాని సరిత,అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, ఆయా తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ సైదమ్మ, స్కావెంజర్ భీముడు, యువకులు కృష్ణ, సాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

# పర్యావరణం లో కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ మేలు

ఎలక్ట్రికల్ వెహికల్స్ కు రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయించిన ప్రభుత్వం

ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

వశిష్ట మోటార్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):

ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ ను కొనుగోలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో బైపాస్ సమీపంలో అక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వశిష్ట మోటార్స్ ఈవీ బైక్ షోరూంను ఆమె ప్రారంభించి



మాట్లాడారు. ఎలక్ట్రికల్ బైక్స్ కొనుగోలు చేసే వాహనదారుల కోసం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను రద్దు చేసింది అన్నారు ప్రభుత్వం కల్పించిన రాయితీలను ఈవి వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యత కలిగిన ఎలక్ట్రికల్ వెహికల్స్ ను విక్రయించి వశిష్ట మోటార్స్ పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,నాయకులు చేపల భాస్కర్వశిష్ట మోటార్స్ షోరూం యజమాని అక్కి కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.



## "సంస్థాన్ "లో అంబేద్కర్ 68వ వర్ధంతి

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి) : దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కట్ట గాలి రోషన్ అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం



నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన రాసిన రాజ్యాంగం దేశంలో ఎన్నో సంస్కరణలకు దారి తీసింది అన్నారు. అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు ధరణి సాయిలు, గౌరవ అధ్యక్షుడు గుండమల్ల మల్లేష్, కోశాధికారి గుండమల్ల రమేష్, యువజన సంఘం అధ్యక్షుడు గుండమల్ల సతీష్ కుమార్, సభ్యులు బల్లెం రామస్వామి, మందు గుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, కట్ట కృష్ణ, ఈసం కిషన్, మహేశ్వరం విగ్నేశ్వర్, కట్ట నర్సింగరావు, మందు గుల దానయ్య, వీసం యాదగిరి, గుండమల్ల లింగస్వామి, కట్ట బౌరేష్, గుండమల్ల కృష్ణ, ఈసం సైదులు, మందుగుల సాయి కిరణ్, ఏము గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి

హాలియా,డిసెంబర్6(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వర్ధంతిని పురస్కరించుకొని



మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు,ప్రసాద్ నాయక్,పాండు నాయక్,నెర్మట వెంకటరెడ్డి,పాంపాటి శ్రీనివాస్,గడ్డం రమణయ్య,నకిరేకంటి సైదులు మాదిగ,నామిని సుధాకర్,కరెడ్ల నరసింహ,రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలని చిమిర్యాల జై భీమ్ సొసైటీ అధ్యక్షుడు దవుల ముత్యాలు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దవుల ముత్యాలు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయ శాస్త్రంలో పట్టభద్రుడు కావడంతో పరిపాలన దక్షుడు అయ్యాడు అన్నారు. దేశ భవిష్యత్తుకు మార్గదర్శనం చేసే విధంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించాడన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రపంచ వ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్టలు పెరిగిపోయాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు దౌల గణేష్, గడ్డం లింగయ్య, డవల మహేష్, నరేష్, సాలమ్మ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

### అంబేద్కర్ ఆశయాలను సాధించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ
### బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్

కోదాడ టౌన్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):
కోదాడ బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని నిమ్మకాయల సెంటర్ వద్దగల డాక్టర్





బీ.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో ప్రజలు స్వేచ్ఛగా సమానత్వంగా జీవించాలని రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనే సదుద్దేశ్యంతో ఆయన ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచిస్తే, నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మానవ హక్కులకు విఘాతం కలిపిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సామాన్య ప్రజలు ఏమి తినాలో, ఏమి తినకూడదో అని ఆంక్షలు పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో అన్ని మతాల, అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో జీవించాలని అంబేద్కర్ గారు కోరుకుంటే ఈనాటి కేంద్ర ప్రభుత్వం మతోన్మాద దుష్టశక్తులు ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాక్షి దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాలు ఒకేతాటిపైకి వచ్చి మతోన్మాద దుష్ట పాలకులకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, కౌన్సిలర్స్ మామిడి రామారావు, మేదర లలిత, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, చింతల లింగయ్య, చలిగంటి వెంకట్, చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, జానిఆర్ట్స్, సిద్దెల రాంబాబు, గౌర్రె రాజేష్, ధీకొండ కృష్ణ, మహ్మద్ షాకిర్, బీపీల్ జానీ, షేక్ నిజామ్,కె.లక్ష్మణ్, కలకొండ వెంకటనారాయణ, కుడుముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పింక్ బాల్ టెస్ట్‌లో తేలిపోయిన టీమిండియా

### విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకున్న నితీష్ కుమార్ రెడ్డి
### తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు
### భారీ స్కోరు దిశగా ఆస్ట్రేలియా..

ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా తొలి రోజు తేలిపోయింది. మొదట బ్యాటింగ్ లో విఫలమైన భారత్.. ఆ తర్వాత బౌలింగ్ లో కూడా పస చూపలేకపోయింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 33 ఓవర్లలో వికెట్ నష్టపోయి 86 పరుగులు చేసింది. ప్రస్తుతం మరో 94 పరుగులు వెనుకబడి ఉంది. మార్నస్ లబుషేన్ (67 బంతుల్లో 20 నాటౌట్‌బీ 3 ఫోర్లు), నాథన్ మెక్ స్వీని (97 బంతుల్లో 38 నాటౌట్‌బీ 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. వీరిద్దరు అజేయమైన రెండో వికెట్ కు 62 పరుగులు జోడించారు. ఉస్మాన్ ఖవాజ (13) వికెట్ ను భారత బౌలర్లు సాధించారు. అంతకుముందు టీమిండియా బ్యాటర్లు తేలిపోయారు. మరోసారి తెలుగు తేజం, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సలతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేయగలిగింది.నితీష్ కుమార్ రెడ్డితో పాటు కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. విరాట్ కోహ్లీ(7), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ బాల్‌కే యశస్వి జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. దాంతో భారత్ పరుగుల ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. మంచి బంతులను గౌరవించిన ఈ జోడీ చెడ్డవాటిని బౌండరీలకు తరలించింది. 69 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని మిచెల్ స్టార్క్ విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన రాహుల్(37)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన కోహ్లీ(7) కూడా స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే నిలకడగా ఆడుతున్న శుభ్‌మన్ గిల్(31)ను స్కాట్ బోలాండ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో భారత్ 82/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే రోహిత్ శర్మ(3)ను స్కాట్ బోలాండ్.. ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. నిలకడగా ఆడుతున్న రిషభ్ పంత్‌ను కమిన్స్ క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో భారత్ 109 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా అశ్విన్.. 100 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని స్టార్క్ విడదీసాడు. అశ్విన్(22)ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. అదే ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన హర్షిత్ రాణా(0)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రాతో కలిసి నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడాడు. ట్రేడ్ మార్క్ షాట్స్‌తో అలరించాడు. స్విచ్ హిట్, రివర్స్ స్వీప్, కవర్ డ్రైవ్‌లతో బౌండరీలు రాబట్టాడు. బుమ్రాను కమిన్స్ ఔట్ చేయగా.. దూకుడుగా ఆడే క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో నితీష్ క్యాచ్ ఔటయ్యాడు. దాంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడింది. పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో నితీష్ ఇలానే దూకుడుగా ఆడి భారత్‌కు మెరుగైన స్కోర్ అందించాడు.



ప్రజాజ్యోతి



# నేటి సీఎం సభకు సర్వం సిద్ధం



ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నల్లగొండ జిల్లాకు రానున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బహిరంగ సభ కోసం భారీ జన సమీకరణ చేస్తున్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం లక్ష మందితో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అయితే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నల్గొండ జిల్లాకు కు రావడం ఇదే తొలిసారి. మొదటిసారిగా ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్న సందర్భంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి కావలసిన నిధులను కేటాయించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధి కోసం ఏం వరాలు కురిపిస్తారోనని ప్రజలు ఆయన రాక కోసం ఆశగా



ఎదురుచూస్తున్నారు.

**ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు**

నల్లగొండ జిల్లాలోని వందల కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేనున్నారు. నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లములలో 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లముల డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ను ప్రారంభించనున్నారు. అదేవిధంగా దామరచర్ల మండలంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ 2 ఎనర్జైజేషన్ ను ప్రారంభిస్తారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో 275 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే 40 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న నర్సింగ్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తారు.అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోనే మిర్యాలగూడ రోడ్డులో సెట్విన్ ద్వారా మహిళలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అంతే కాకుండా నూతన లైబ్రరీ భవనానికి, అదేవిధంగా కనగల్, తిప్పర్తి మండలాలకు నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తారు.

**ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ, ఎస్పీ...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన దృష్ట్యా మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

**2500 మందితో భారీ బందోబస్తు...**

సియం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐజి, డిఐజి, 5 గురు ఎస్పీలు,10 మంది అడిషనల్ ఎస్పీలు,25 మంది డీఎస్పీలు,75 మంది సిఐలు, 170 మంది యస్ఐలు, 2500 మంది పోలీసు సిబ్బంది తో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం ఏర్పాటుచేసిన సభకు వచ్చే ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు, వివిపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు,ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తించి వాటికి అనుగుణంగా ఏర్పాటు చేశారు. అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచన చేశారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

**భారీగా స్వాగత తోరణాలు, కటౌట్లు...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం భారీగా స్వాగత తోరణాలు, కటౌటులను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రికి స్వాగతం తెలుపుతూ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల తో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ కటౌట్లు, హోర్డింగులు, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్..**

సీఎం రేవంత్ రెడ్డి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి హెలికాప్టర్ ద్వారా నల్లగొండకు బయలుదేరుతారు. మధ్యాహ్నం 2:25 గంటలకు నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లముల చేరుకుంటారు. మధ్యాహ్నం 2:40 నుండి 2:50 మధ్య బ్రాహ్మణ వెల్లముల డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ను ప్రారంభిస్తారు.2:55 గంటలకు బ్రాహ్మణ వెల్లముల నుండి బయలుదేరి 3:15 గంటలకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు చేరుకుంటారు.3:20 నుండి 3:40 కు థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ 2 ను ప్రారంభిస్తారు. 3:40 నుండి 4 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు.4:10 గంటలకు థర్మల్ పవర్ స్టేషన్ నుండి బయలుదేరి 4:25 కు నల్లగొండ కు చేరుకుంటారు. అనంతరం 4:30 నుండి 4:50 మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల మధ్య జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల రాజీవ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సభ లో పాల్గొంటారు.

**జిల్లా ప్రజల ఆకాంక్షలు ఇవే...**

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు ప్రారంభోత్సవ డిపిఆర్ లో మొదటగా ప్రాజెక్టులో ఉన్న ఎడమ కాలువ మునుగోడు నియోజకవర్గం లోని కిష్టాపురం వరకు ఉంది. అయితే ప్రస్తుతం దీనిని తగ్గించి తాళ్ల వెల్లంల వరకు కొనసాగించారు. దీంతో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గం లోని ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది. కావున కాలువను కిష్టాపురం వరకు తీసుకువెళ్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రంలో నే అత్యధికంగా బత్తాయి సాగయ్యే జిల్లా నల్లగొండ. బత్తాయి సాగుకు పేరుగాంచిన నల్లగొండ జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతులు ఆయిల్ ఫామ్ వైపు మల్లుతున్న తరుణంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ ను ప్రోత్సహిస్తున్న మార్కెటింగ్ సౌకర్యం లేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదు-ర్కోవాల్సి వస్తుంది.

ఎస్ఎల్బిసికి ఇచ్చిన ప్రాధాన్యతను నక్కల గండి, డిండి ఎత్తిపోతల పథకాలకు కూడా ఇవ్వాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

**ఉస్మానియా కళాశాల తరహాలో అభివృద్ధి చేయాలి...**

నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఉస్మానియా మెడికల్ కళాశాల తరహాలో అభివృద్ధి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. మెడికల్ కళాశాలలో పిజి, సూపర్ స్పెషాలిటీ కోర్సులను ఏర్పాటు చేయాలి.

నూతనంగా ఏర్పాటు చేసిన భవనంలో సెమినార్ ఏర్పాటు చేసుకోవడానికి ఆడిటోరియం, ఈ లైబ్రరీని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పాత మెడికల్ కళాశాల నుండి నూతన మెడికల్ కళాశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. అయితే కళాశాల లో మెరుగైన విద్య కోసం కావలసిన ప్రొఫెసర్, ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

## అభిమానులకు రిప్లై ఇవ్వడంలో వార్నర్ ప్రత్యేకం

సోషల్ మీడియాలో తమ అభిమాన క్రికెటర్ నుండి ప్రతిస్పందన కోసం కొన్ని రోజులపాటు నిరీక్షించటం అభిమానులకు కొత్తేమీ కాదు. కానీ, కొంతమంది అభిమానులు తమ తపనను ట్వీట్ల రూపంలో ప్రదర్శించి, వారి లక్ష్యాన్ని సాధిస్తారు. ఇటీవలి ఘటనలో, డేవిడ్ వార్నర్ రిప్లై ఒక భారతీయ అభిమాని కోరికను తీర్చడం అందరినీ ఆకర్షించింది. ఐపీఎల్ 2025 వేలంలో డేవిడ్ వార్నర్ అమ్ముడుపోకపోవడం అభిమానులకు పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో సన్రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్కు ప్రాతినిధ్యం వహించిన వార్నర్, ఐపీఎల్లో అద్భుతమైన ఫామ్ కలిగిన ఆటగాడు. కానీ ఈసారి వేలంలో అతనికి ఎవరూ కొనుగోలు చెయ్యకపోవడం అందరికి ఆశ్చర్యం కలిగించింది. అయితే, ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్పై అభిమానులు చూపే ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. తన అభిమాన క్రికెటర్ డేవిడ్ వార్నర్ నుండి రిప్లై రావడానికి ప్రయత్నిస్తున్న %జతీ-అ%ఖుం%బ45 అనే ట్విట్టర్ వినియోగదారు, వార్నర్ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు: అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ ఓపెనర్లలో ఒకరురిప్లై ఇచ్చే వరకు ట్వీట్ చేస్తూనే ఉంటాను □" అని ప్రకటించారు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ, డేవిడ్ వార్నర్ వెంటనే ప్రతిస్పందిస్తూ, "హాయ్" అంటూ తన అభిమానిని ఆనందపరిచాడు. ఈ సరళమైన స్పందనతో అభిమాని సంతోషంతో చిందులు వేసాడు. వార్నర్ రిప్లై సోషల్ మీడియాలో వైరల్గా మారింది. నెటిజన్లు తమ అభిప్రాయాలతో స్పందించి, కామెంట్ల విభాగాన్ని నింపేశారు. కొంతమంది వార్నర్ను "అత్యుత్తమ ఓపెనర్"గా కొనియాడగా, మరికొందరు ఐపీఎల్లో అతని గైర్హాజరీని చర్చించారు. కొందరు అయితే, "పుష్ప 2□లో అల్లు అర్జున్తో కలిసి అతిథి పాత్రలో కనిపిస్తాడనే పుకార్లను కూడా ప్రస్తావించారు.ఇది తొలిసారి కాదు, డేవిడ్ వార్నర్ ఈ తరహా స్పందనల ద్వారా తన అభిమానుల గుండెల్లో చోటు సంపాదించుకున్నాడు. గతంలో కూడా అతను 23 రోజులపాటు ఎదురు చూసిన ఓ అభిమాని ట్వీట్కు స్పందించి, అభిమానుల మన్ననలు పొందాడు. ప్రస్తుతం భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో రెండో టెస్ట్ అడిలైడ్లో పింక్-బాల్తో జరగనుంది. పింక్ బంతి టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో డేవిడ్ వార్నర్ ఒకరు. 17 ఇన్నింగ్స్లో 47.06 సగటుతో 753 పరుగులు చేసిన వార్నర్ ఈ ఫార్మాట్లో తన ప్రత్యేకతను నిరూపించాడు.వార్నర్ తన ఆటతీరుతోనే కాకుండా, తన అభిమానులందరికీ ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించడంలో కూడా మాస్టర్. "హాయ్" అన్న చిన్న మాటతోనే ఆయన తమ అభిమాన గుండెల్లో చిరస్మరణీయుడై నిలుస్తాడు.

